# పీచు

* అలోక్ *



**ఉపోద్ఘాతం :**

''కాదేదీ కవిత కనర్హం'' అన్న శ్రీ శ్రీ గారి ధర్మమా అని, మున్నెన్నడూ గ్రంధస్థంకాని వస్తువులన్నీ కావ్య వస్తువులు కాగల మహదవకాశం లభించింది. వాటిలో ఒకటీ పీచు !

'విపులాచ పృథ్వీ' అని, ఎన్నో వస్తువులుండగా పీచు నెన్నుకోడానికి కారణమేమిటి ? పీచు ప్రత్యేకత యేమిటి ? — అన్న సందేహం చదువరులకు కలుగుతుంది.

తిక్కనకు హరిహరనాథుడు, పోతనకు శ్రీరామచంద్రమూర్తి ఆదేశించినట్టు, పీచు జ్ఞానానంద స్వాములవారు కనిపించి పీచు గురించి వ్రాయమని సెలవిచ్చారు. ఆయన గెడ్డం, మీసం, పండు జుత్తూ వెండి పీచులా విరాజిల్లుతున్నాయి. నాకు గుండెలు పీచు పీచు మంటున్నాయి. ధైర్యం చిక్కబట్టుకుని, ''చిత్తం! ఎలా వ్రాయమన్నారు?'' అని అడిగాను.

మానవుని పురోగమనానికి ప్రశ్న కదా మూలకందం ? ప్రశ్న లేకపోతే ప్రగతి లేదు, పీచూ లేదు! కనుక !!

ప్రశ్నించగా, ఆయన ఒకింత నవ్వి,

''చరితం పీచు పీచస్య
శత పంక్తి ప్రవిస్తరం.''

అని, అంతర్ధాన మయ్యారు. నాకు బోధపడలేదు. నిఘంటువు తిరగేశాను. చేశి, విశేష్యం అని తెలియ జేస్తూ, అర్థం నార అని ఎరుకపరిచారు. నిఘంటు కారులు.

*　　　*　　　*

**ఉపక్రమణిక :**

పీచు ప్రాచీనమైనది. నాగరికతా సౌకర్యాలూ సంపాదించుకోవడానికి నరుడు ప్రారంభించిన తొలి రోజులలో, పత్తి, పట్టు, నైలాను, టెర్లిను మొదలైనవి వలువలు కాని రోజులలో, మానవుల మానం ఆచ్ఛాదించడానికి ఉపకరించిందీ పీచే ! పీచు కట్టకపోతే, నాటి మానవుడు చలికి గడ్డకట్టి పోయేవాడు.... అలా ఆ మానవుడు నాగరికుడై, అచ్చు యంత్రం కనిపెట్టి, పిల్లలకి వాచక పుస్తకాలు ముద్రించాడు.

''తండ్రి గరగర
తల్లి పీచు పీచు
బిడ్డలు రత్న మాణిక్యాలు.''

అని, వాచక పుస్తకంలో సచిత్రంగా పొడుపు కథ ముద్రించాడు. దానికి విడుపు పనసపండు. ఇతర జిల్లాలలో ఏమంటారో గాని, మా జిల్లాలో పీచు మిఠాయి వీధుల్లో తిప్పి అమ్ముతారు. అల్లికలకీ, బొంత కుట్టడానికీ ఉపయోగించే దారపుండ (నూలుబంతి) పరిమాణంలో, తియ్యగా పీచుపీచుగా ఉంటుందీ మిఠాయి.


పరిమాణాలలో వ్యత్యాసాలున్నా సంచులన్నీ పీచుతో తయారయేవే ! 'స్టేటు బ్యాంకులో చిల్లర సంచులూ, ఎరువులూ, సిమెంటూ నింపిన సంచులూ, బియ్యం, చీనీ మొదలైనవి ఉండే సంచులూ, జనప పీచుతో తయారుచేస్తారు. పీచు అత్యుత్తమ 'కమర్షియల్ క్రాప్ ! ఇంగిలీపీచులో ఎందుకు చెప్పానంటే, 'వ్యాపార పంట' దాని సమానం గనుక ! ''సంచులకుపయోగించేది పీచు కాదూ, దాన్ని నార అంటారు'' అని సవరణ ప్రతిపాదించాడు నా మిత్రుడు. పీచంటే కొబ్బరి పీచు మాత్రమేనట. అందుకని కొబ్బరి పీచు గురించి చెప్తాను.

పాఠక సామాన్యానికి అర్థంకాని కవిత్వం వ్రాస్తే నారికేళపాకం అంటారు. ఆ పాకం రుచి చూడా లంటే పీచు వొలిచి, చిప్పగొట్టి, నీళ్ళు పట్టి— తాగాలి. ఇంత బాధపడితేగాని, ఆ పాకం బోధపడదు. పాదరజో లేశం తుడుచుకునే మెత్తలు— గుమ్మాల ముందుంచబడేవి, కొబ్బరిపీచు నిర్మితాలే! అంతేకాదు .... కొబ్బరిపీచుతో త్రాళ్ళు పేనుతారు.

ఎక్కువగా చేదలకి (బొక్కెనలకి) కట్టడంచేత అవి చేదతాళ్ళుగా చెప్పబడి, క్రమంగా చేంతాళ్ళయేయి. వీటికి ప్రసిద్ధి చెంగలావుపేట (విశాఖపట్నంలో). ఈ తాళ్ళ పరిశ్రమకి—సారీ—తాళ్ళ పరిశ్రమకి విశాఖపట్నం కేంద్రం కాదు. అక్కడి నూతులు లోతు. రెండు మూడు తాళ్ళు కడితేగాని నీళ్ళందవు.

తాడుతో తోడితే నీళ్ళు దొరికినట్టే, కలి కాలంలో దేవుణ్ణి స్మరిస్తే ముక్తి దొరుకుతుందట. ఎన్నడూ దేవుని తలవని ఒక సంపన్నుడైన వ్యక్తి లోని జీవుడు, దేహాన్ని వొదిలే కాల మాసన్నమైంది. బీరకాయ పీచులాటి చుట్టరికాలు కలుపుకుని దూరందూరపు బంధువులంతా ఆసన్నమయేరు. అతను హరీ అనే ముందు హరినామస్మరణ చేయించి, ముక్తి ఇప్పించాలని వాళ్ళ తాపత్రయం. ఇంత నార తీసుకొచ్చారు. నారాయణ అంటే వచ్చే ముక్తిలో, సగమేనా, నార అంటే వస్తుందని !

50వ పేజీ చూడండి




# పీచు

### 11 వ పేజీ తరువాయి

ఆ నాస్తికుడు కల గంటున్నాడు, పీచు బుర్రలతో యమదూతలు తననీ లాగుతున్నట్టు! మీ పీచమడచెదనని తాను వాదిస్తున్నట్టు!! ఆ సమయంలో బీరకాయపీచు బంధువులు, నారం ఛూపించి యుదేమిటి? అని అడిగారు. కలలో యమదూతల పీచమడిచే నాస్తికుడు కళ్ళుతెరిచి, "పీచు పట్టుకొచ్చే దేవిటర్రా!" అని, కళ్ళుమూశాడు.

బలవంతంగా అనిపించాలంటే యిలాగే ఉంటుంది. కొన్నాళ్లవరకు పాశ్చాత్యులు ప్రాగ్దేశస్థులచే ఆంగ్లం మాటాడించేరు. ఇప్పుడు కొత్త దాహాలు దాక్షిణాత్యులచే డిటో!! నేర్చుకోకపోతే, ఉద్యోగులకి యింక్రిమెంట్లు రావు, విద్యార్థులు ఉత్తీర్ణులు కారు!

ఆంగ్లేయులు "గాడ్ ది గుడ్! కాంకర్ పీస్" (God The Good, Conquer Peace) అనమంటే, అచ్చతెనుగులో గాడిది గుడ్డూ, కంకర పీచూ అన్నాడో ఆంధ్రుడు.

పీచు అంటే హిందీలో అర్థం లేకపోయినా, దాన్ని తిరగేసి "చుపీ" అంటే "మౌనముగా" అన్న అర్థం వస్తుంది. అనుమానం ఉంటే

"తూ చుపీ హై కహాఁ?
మై తడపూ యహాఁ!" అన్న పాట వినండి.

'పీ' అంటే త్రాగు అని అర్థం.

ఇంకేం వ్రాసేది?

"ఏ పీచు చరిత్ర చూసినా
ఏమున్నది గర్వకారణం?
పీచులతో తాళ్ళు పేనడం
వారలతో సంచు అల్లడం!" తప్ప—

# ఇంటింటి పజ్యాలు

**ఆరుద్ర**

## నావుడు కరారావుడు

వ్యాపారం చేసే ప్రతి సంస్థా అందుకో
అని తగిలించుకుంటుంది బోర్డెందుకో
కొందరు చేసేది ఎగుమతి కొందరు చేసేది దిగుమతి
అందరికీ యివ్వాలి ప్రభుత్వం అనుమతి
సరిపోతుందా ఎవరికైనా ఒక్క సర్కారు సమ్మతి
చక్కగా ఐ. పీ. పెడితే డబ్బు దాచడానికి కావాలో శ్రీమతి.

# సరాగమాల

భద్రాచలం నుంచి పాపినేని సీతాదేవి "ఐశ్వర్యం గల కులీన కుటుంబంలో, లేమీ నీచత్వమూ తెలియని చోట, సద్వర్తనులైన తలిదండ్రుల పెంపకంలో, ఉన్నతాత్ములగు అధ్యాపకుల శిక్షణలో దయగాంత రంగులగు మిత్రుల సాంగత్యంలో పెరిగిన వ్యక్తికే ఉత్తమ సంస్కారం అలవడుతుందని" శ్రీ సామర్‌సెట్‌మామ్ అన్నారు.

అటువంటి వారు.

మీరు హైందవ ధర్మసూత్రాలకు ముఖ్యమైన ప్రాతిపదిక పూర్వజన్మ సుకృతాన్ని మరచినట్లు ఉన్నారు. అది లేనిదే పైన మీరుదహరించిన వన్నీ సమకూడవు. సమకూడినా ఉత్తమ సంస్కారముగా ఘనీభవించవు. మామ్ అన్న మాటలో నిజముండక పోదు. కాని అందులో పదవవంతుకైనా ఆ వ్యక్తి అర్హుడైతే ధన్యుడే. ఇక నేనానాడన్నమాట, ఇంటి యింటికీ తీసుకునివెళ్ళి అమ్మటానికి పందేహించనని, ఇంకా పూర్తిగా నిజమవలేదుకాని ఒకటి మాత్రం నిజం. నేను మూడుమార్లు వెక్కిరిస్తూ బిచ్చగాళ్ల పాటలా ఉందని విమర్శిస్తూ తెగనాడిన "పెళ్ళివారమండీ" అమ్ముడుపోయిన కాపీలలో సగంకూడా అమ్ముడుపోలేదు నేను పదిమార్లు పొగడి వ్రాసిన "నీలాల నింగి తేలి". రెండు రికార్డులకూ కారకులు పి. బి. శ్రీనివాస్, ఎస్. జానకి, రాజశ్రీ, శ్రీరామ్. ఈ ఎగుడు దిగుడులకు పూర్తిగా బాధ్యులు శబ్దాన్ని అనుసరించికొనే పెళ్ళి సంగీతకారులు, ఆంప్లిఫైయరుధారులు.

* * *

ఇద్దరు వ్యక్తులు కలసి సంగీతాన్ని ఇవ్వటం హిందీ చిత్రాలలో అనాదిగా ఉన్న ఆచారం. హుసన్లాల్— భగత్రామ్, శంకర్— జైకిషన్, బిపిన్—బాబుల్, వేద్—మదన్, కల్యాణ్ జీ—ఆనంద్ జీ, లక్ష్మీకాంత్—ప్యారేలాల్ ఇలా ఉన్నారు హిందీ చిత్రసీమలో. తెలుగులో ఇటువంటి జంటలు చాలా అరుదు. ఆ జంటలు చేసిన చిత్రాలూ అరుదే. ప్రసాదరావు— కేల్కర్, చలపతిరావు— మోహన్ దాస్, రాజేశ్వరరావు—హనుమంతరావు, వేలూరి—జోసఫ్, ఈ జంటలు చేసిన చిత్రాలు ఉంటే ఒకటి లేకపోతే రెండు. పై కలయికలన్నిటినీ మరపించే కలయిక ఒకటి ఈ మధ్యనే తటస్థపడింది. ఆ జంట ఎస్.రాజేశ్వరరావు—టి. చలపతిరావు. మొదట్లో రాజేశ్వరరావు మూడు పాటలూ, మిగిలినవి చలపతిరావు చేస్తారనుకున్నారు. కాని పాటలు తయారయేటప్పుడు ఇద్దరు దగ్గరే ఉండటం ఒకరు చేసిన వరసకు ఒకరు మెళకువలు చెప్పటం, ఒకరు దిద్దిన సగిషీలకు మరొకరు మెరుగులు పెట్టటం జరిగింది. పాట రికార్డయిన తరువాత వింటే ఎవరేది చేశారో తెలుసుకోలేక తికమక పడ్డారట. అందుకోసమే అన్ని పాటలకూ ఇద్దరి పేర్లు వేస్తున్నారు. ఈ కలయికలోనుంచి ప్రభవించినవే ఈ రెండు పాటలు.

మంచి మనిషి జి.ఇ. 35471.

కిలకిలలాడే గిటారులూ. కళకళలాడే అకార్డి